www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | శుక్రవారం 28,ఆగస్టు, 2026





2వ పేజీలో...

## బొగ్గు మైనింగ్‌లో కలిసి నడుద్దాం

కర్ణాటక జెన్కో క్యాప్టివ్ బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధం

కర్ణాటక ఇంధన మంత్రికి ప్రతిపాదించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సానుకూలంగా స్పందించిన కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కె. జె. జార్జ్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్ ):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కె.జె. జార్జ్‌తో గురువారం సమావేశం అయ్యారు . రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, బొగ్గు కొనుగోళ్ళ చెల్లింపులు, సాంకేతికత మార్పిడిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రెటరీ గౌరవ్ గుప్తా, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కెపిసిఎల్ ఎం.డి రాజేంద్ర చోళన్, కెపిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ నాగరాజు, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)హెచ్. వెంకన్న, జిఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



4లో

## యువశక్తిని నిర్వీర్యం చేయడం దుర్మార్గం

- ఉపాధి, ఉద్యోగ రంగాలను పాలకుల విస్మరణ
- ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలు వీడాలి
- పోరాటాలతోనే హక్కుల రక్షణ సాధ్యం
- సామాజిక మార్పు కోసం యువత కదలాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

## ఖమ్మం గడ్డపై ఉద్యోగుల మహాగర్జన



3లో

భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన 5 వేల మంది ఉద్యోగులు

టి.జి. జాక్ ఆధ్వర్యంలో మహాధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం

ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్) : ఉద్యోగుల న్యాయమైన హక్కులు, ఆర్థిక, సర్వీస్ ప్రయోజనాల సాధన కోసం తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టి.జి. జాక్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం ఐ.డి.ఓ.సి కార్యాలయం ఎదుట భారీ మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలకు..

# బొగ్గు మైనింగ్‌లో కలిసి నడుద్దాం

**మొదటి పేజీ తరువాయి**



పెరుగుతున్న విద్యుత్తు డిమాండు కు అనుగుణంగా తగినంత బొగ్గును అందించడం కోసం సింగరేణి సంస్థ మరియు కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ (సంయుక్త భాగస్వామ్యం) గా కలిసి పని చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ కు ప్రతిపాదన చేశారు.

పెరుగుతున్న కర్ణాటక విద్యుత్ అవసరాల నేపథ్యంలో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛత్తీస్ గఢ్,ఒడిషా రాష్ట్రాల్లో చేపట్టిన క్యాప్టివ్ కోల్ బ్లాక్ లలో బొగ్గు తవ్వకం లో అనుభవం కలిగిన సింగరేణి సంస్థతో ఆ బ్లాకుల్లో మైనింగ్ జరపడానికి ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి కలిసి ముందుకుపోతేబాగుంటుందని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. సింగరేణి సంస్థకు బొగ్గు మైనింగ్ లో దాదాపు 137 సంవత్సరాల అనుభవం ఉందని కనుక కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన బొగ్గు బ్లాక్ లలో మైనింగ్ జరపగలదని, అలాగే కర్ణాటక రాష్ట్రానికి విద్యుత్ రంగంలో ఉన్న అపార అనుభవాన్ని సింగరేణి సంస్థ కూడా తాను చేపట్టబోయే పవర్ ప్లాంట్ ల నిర్వహణలో వినియోగించుకోవచ్చని, ఈ విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ సంస్థల పరస్పర సహకారంతో అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా ఒక జాయింట్ వెంచర్ సంస్థగా సింగరేణి కె.పి.సి.ఎల్ కలిపి ఏర్పడే అవకాశం పై అధ్యయనం చేయాలని సూచించారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. జె. జార్జ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్న బొగ్గు పై కూడా చర్చించారు.

కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్వహణకు తెలంగాణ నుంచిహో బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని కర్ణాటక మంత్రి కె.జె. జార్జ్ కోరారు. ఇందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి బొగ్గు లింకేజీ ద్వారా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం కర్ణాటకలోని ఎర్రమారుస్ థర్మల్ పవర్ ప్లాంట్ కు 5.24 మిలియన్ టన్నుల బొగ్గును పూర్తి లింకేజీ ద్వారా సరఫరా చేస్తుందని, పాక్షిక లింకేజీ తో రాయచూరు లోని థర్మల్ పవర్ ప్లాంట్ కు 3.01 మిలియన్ టన్నుల బొగ్గు, బళ్ళారి యూనిట్-3 థర్మల్ ప్లాంట్ కు 2.29 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామని వివరించారు. రోజుకు కనీసం 4 రేకుల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందన్నారు.

## చున్నీ చక్రంలో ఇరుక్కుని తల్లి, కుమార్తెకు గాయాలు

**- ఆపదలో అండగా నిలిచి.. క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చిన యువకుడు**

**- ప్రథమ చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలింపు**

**దుమ్ముగూడెం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 27**

చర్ల మండలం కుర్నపల్లి గ్రామానికి చెందిన టీ. గోపయ్య తన భార్య, పిల్లలను బైక్‌పై తీసుకుని తూరుబాక గ్రామంలోని ఓ నాటు వైద్యుడి వద్ద కామెర్ల మందు కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ వెనుక కూర్చున్న అతని భార్య చున్నీ అదుపుతప్పి వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆమెతో పాటు ఆమె కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో





లక్ష్మీనగరం నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న సాయికుమార్ అనే యువకుడు ఘటనను గమనించి వెంటనే స్పందించారు. సేవ్ ద ఓల్డ్ పూర్ సభ్యుడైన ఆయన క్షతగాత్రులను స్వయంగా నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి మానవత్వం చాటుకున్నారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## గ్రామాల్లో ముమ్మరంగా వైద్య శిబిరాలు.. జ్వర బాధితులకు పరీక్షలు

**చర్ల, ఆగస్టు 27 (భద్రాద్రి న్యూస్):**

గ్రామాల్లో జ్వరాల పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ సబ్‌సెంటర్ల ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. జ్వర బాధితులను గుర్తించి వైద్య పరీక్షలు చేయడంతో పాటు, గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

కుర్నాపల్లి సబ్‌సెంటర్ పరిధిలోని బోధనెల్లి గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ జె. సంధ్య, హెల్త్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి 46 మంది ఓపీకి హాజరుకాగా, ముగ్గురికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. అలాగే పెదమిడిసీలేరు సబ్‌సెంటర్ పరిధిలోని కిష్టరంపాడు గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీ ఐ. దీప్తి మౌనిక, హెల్త్ స్టాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి 34 మంది హాజరుకాగా, ఇద్దరికి జ్వరం ఉన్నట్లు నిర్ధారించారు.

తేగడ సబ్‌సెంటర్ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలోనూ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాలను డాక్టర్ సాయి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వైద్య సిబ్బంది గ్రామస్తులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.

**పరిశుభ్రతే ప్రధాన రక్షణ**

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని వైద్య సిబ్బంది సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం









వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో వైద్య సిబ్బంది, హెల్త్ స్టాఫ్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ




**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 27 భద్రాద్రిన్యూస్ :**

ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతిని ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది పనితీరును పరిశీలించిన సీపీ.. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం సెక్టార్ అధికారులు, పోలీస్ సిబ్బందితో సీపీ మాట్లాడి పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ మురళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 27( భద్రాద్రిన్యూస్ ):**



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని కుటుంబ విలువలను, సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే పవిత్రమైన పండుగ అని అన్నారు. ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు మరింత పెంపొందాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**లక్ష్మీ దేవిపల్లి, ఆగస్టు 27( భద్రాద్రిన్యూస్ ):**

శ్రీ చైతన్య కొత్తగూడెం-1 పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదర విద్యార్థులకు రంగురంగుల రాఖీలు కట్టి, ప్రేమ, ఆప్యాయత, సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగురంగుల రాఖీలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, రాఖీ పండుగ గొప్పతనాన్ని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి , ఏజీఎం వీరన్న మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు.

భద్రాద్రి న్యూస్

శుక్రవారం 28,ఆగస్టు, 2026

# యువశక్తిని నిర్వీర్యం చేయడం దుర్మార్గం

**ఉపాధి, ఉద్యోగ రంగాలను పాలకుల విస్మరణ**
**ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలు వీడాలి**
**పోరాటాలతోనే హక్కుల రక్షణ సాధ్యం**
**సామాజిక మార్పు కోసం యువత కదలాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్ ):-**
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ..దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటి యువతను నిర్వీర్యం చేసేలా పాలకుల విధానాలు సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఉపాధి, ఉద్యోగ రంగాలను పూర్తిగా గాలికొదిలేయడం వల్ల యువతరం తీవ్ర అసహనానికి గురవుతోందన్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి యువతరం ఐక్యంగా కదనరంగంలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే పాలకులు పనిచేస్తున్నారని, సామాన్యుల బతుకులు మరింత దుర్భరంగా మారుతున్నాయని విమర్శించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలపై గళమెత్తి పోరాడాల్సిన బాధ్యత యువజనులపైనే ఉందని స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఏఐవైఎఫ్ నిర్మాణభాధ్యులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ యువత తమ సైద్ధాంతిక, పోరాట




బలాన్ని పెంపొందించుకుని ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం ముందుండాలని సూచించారు. యువజన సమాఖ్య నేతృత్వంలో జరిగే అన్ని ఉద్యమాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. సమావేశంలో కల్లూరి వెంకటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నానబాల రామకృష్ణ, నాయకులు సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, వి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, ఖయూమ్, భూపేష్, జర్పుల ఉపేందర్, అనుముల సాయి, సాధనపల్లి సతీష్, భూక్యా దస్రు, కందుల భాస్కర్, డి శంకర్, భూక్యా శ్రీనివాస్, గోపికృష్ణ, ధర్మరాజు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, సత్యనారాయణ, ఎర్రబెల్లి శంకర్, చాంద్ పాషా, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, తదితరులు పాలొన్నారు.

# రాఖీ బంధంతో మురిసిన త్రివేణి





**అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు వేదికైన పాఠశాల ప్రాంగణం**

**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్):**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని త్రివేణి స్కూల్స్, ఖమ్మం శాఖలో రాఖీ ప్రీ-సెలెబ్రేషన్స్‌ను ప్రేమ, ఆప్యాయత, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు, కజిన్స్ పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాఖీలు కట్టిన అనంతరం మిఠాయిలు పంచుకుని తమ మధ్య ఉన్న ప్రేమ, అనుబంధాన్ని చాటుకున్నారు. చిన్నారుల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా తదితరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ విద్యార్థులను అభినందిస్తూ రాఖీ పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమ, నమ్మకం, బాధ్యతలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు కుటుంబ బంధాలను గౌరవిస్తూ, ఒకరినొకరు ఆదరించే మంచి మనసును పెంపొందించుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లోని విలువలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, వాటిని ఆచరణలో పెట్టేలా ప్రోత్సహించడమే ఇటువంటి వేడుకల ఉద్దేశమని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, రాఖీ కేవలం ఒక దారం కాదని, ప్రేమ, రక్షణ, ఆత్మీయతలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు పరస్పర గౌరవం, సహకారం, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా మాట్లాడుతూ, పాఠశాలలో ఇటువంటి పండుగలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలపై అవగాహన కలుగుతుందని అన్నారు. రాఖీలతో అలంకరించిన పాఠశాల ప్రాంగణం, విద్యార్థుల చిరునవ్వులు, ఆత్మీయ పలకరింపులతో రాఖీ ప్రీ-సెలెబ్రేషన్స్ సందడిగా సాగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అక్రమ పట్టాలపై అధికారులు స్పందించాలి

**1/70 చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి...గోండవా సంక్షేమ పరిషత్ డిమాండ్**

**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 27**
వెంకటాపురం మండలంలోని మరికాల (జెడ్), వాడగూడెం (జెడ్) ప్రాంతాల్లో వలస గిరిజనేతరులకు మంజూరైన అక్రమ పట్టాలను వెంటనే రద్దు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ వలస గిరిజనేతరులకు అక్రమంగా పట్టా పాస్‌పుస్తకాలు ఎలా మంజూరు చేశారని అధికారులను ప్రశ్నించారు. గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ హయాంలో 1/70 చట్టాన్ని పక్కనపెట్టి మరికాల (జెడ్), వాడగూడెం (జెడ్) ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూములకు పట్టాలు ఎలా మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతాల నుంచి వలస వచ్చిన గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాల్లో భూములను ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు పాల్పడుతున్నారని



ఆరోపించారు. ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వలసలను నిరోధించేందుకు చట్టాలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ వలసలు జరుగుతున్నాయని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మరికాల (జెడ్), వాడగూడెం (జెడ్) ప్రాంతాల్లోని అక్రమ పట్టాలను తక్షణమే రద్దు చేసి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అక్రమ పట్టాల వ్యవహారంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ కోరింది. ఈ కార్యక్రమంలో తుమ్మ రామకృష్ణ, సూర్యం పాల్గొన్నారు.

# బాలికా నిలయం ఏర్పాటు అభినందనీయం..

## విద్యార్థులకు నూతన దుస్తుల పంపిణీ



**చర్ల, ఆగస్టు 27 (భద్రాద్రి న్యూస్):**
గిరిజన బాలికల విద్యాభివృద్ధి, భవిష్యత్తుకు బాటలు వేసే లక్ష్యంతో వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో శబరి బాలికా విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని రైస్‌పేటలోని కోట బండాలమ్మ తల్లి ఆలయ అర్చకులు పున్నమరాజు కార్తీక్ శర్మ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శబరి బాలికా నిలయంలోని విద్యార్థులకు కార్తీక్ శర్మ తల్లిదండ్రులు, సాయిబాబా ఆలయ అర్చకులు విజయకుమార్ శర్మ--లలిత దంపతులు నూతన దుస్తులను అందజేశారు. గురువారం శబరి బాలికా నిలయం బాధ్యులు గోగికార్ రాంలక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్తీక్ శర్మ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ శర్మ మాట్లాడుతూ.. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చర్లలో గిరిజన బాలుర కోసం కొమరం భీం విద్యార్థి నిలయం నిర్వహిస్తూ, విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. అదే తరహాలో ఈ ఏడాది నుంచి చర్లలో గిరిజన బాలికల కోసం శబరి పేరుతో విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఆదివాసీల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కొమరం భీం నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి, సుజాత, వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎఫ్.ఎల్.ఎన్ సెల్‌లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, జిల్లా కలెక్టర్, చైర్మన్ సమగ్ర శిక్ష ఖమ్మం వారి నోట్ ఆమోదం మేరకు జిల్లా ఎఫ్.ఎల్.ఎన్ సెల్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా ఎఫ్.ఎల్.ఎన్ సెల్‌లో ఒక ఎల్.ఎఫ్.ఎల్ హెడ్మాస్టర్ , ముగ్గురు ఎస్.జి.టిలు పోస్టులు భర్తీ చేయనున్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 29, 2026 సాయంత్రం 4 గంటలలోపు జిల్లా విద్యాశాఖాధికారి, ఖమ్మం కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. ఆగస్టు 29 సాయంత్రం వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, ప్రతి పోస్టుకు 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 31న జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు, క్వాలిటీ కో-ఆర్డినేటర్లతో కూడిన ఎంపిక కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపిక చేపడుతుంది.

**ఎల్.ఎఫ్.ఎల్ హెడ్మాస్టర్ అర్హతలు**

ఎల్.ఎఫ్.ఎల్ హెడ్మాస్టర్ పోస్టుకు దరఖాస్తు చేసే అభ్యర్థికి కనీసం 10 సంవత్సరాల మొత్తం సర్వీస్ అనుభవం, అందులో కనీసం 2 సంవత్సరాల పరిపాలనా అనుభవం ఉండాలి. నాయకత్వ లక్షణాలు, విద్యా మార్గదర్శక నైపుణ్యాలు, మంచి కమ్యూనికేషన్, సమన్వయ నైపుణ్యాలు కలిగి ఉండాలి.

ల క్లస్టర్, మండల, జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో రిసోర్స్ పర్సన్/ట్రైనర్‌గా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎఫ్.ఎల్.ఎన్ అమలు లేదా ఉపాధ్యాయ శిక్షణలో అనుభవం ఉన్నవారికి కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ముఖ్యంగా ఎమ్.ఎస్ ఆఫీస్ పరిజ్ఞానం తప్పనిసరి. విద్యా డేటాను విశ్లేషించి నివేదికలు రూపొందించే సామర్థ్యం ఉండాలి. అభ్యర్థి అకాడమిక్ ప్యానెల్ సభ్యుడిగా ఉండకూడదు. వయస్సు 56 సంవత్సరాలకు మించకూడదు.

**ఎస్.జి.టి పోస్టులకు అర్హతలు**

ముగ్గురు ఎస్.జి.టిలను తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేయనున్నారు. అభ్యర్థులకు కనీసం 5 సంవత్సరాల బోధనా అనుభవం ఉండాలి. క్లస్టర్, మండల, జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో రిసోర్స్ పర్సన్/ట్రైనర్‌గా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎఫ్.ఎల్.ఎన్ బోధనా విధానంపై మంచి అవగాహనతో పాటు సంబంధిత సబ్జెక్టులో నైపుణ్యం, ఎమ్.ఎస్ ఆఫీస్ తో సహా కంప్యూటర్ ప్రావీణ్యం, మంచి ప్రజెంటేషన్ మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉండాలి. విస్తృతంగా పాఠశాలలను సందర్శించేందుకు సిద్ధంగా ఉండాలి.

ఎస్.జి.టి అభ్యర్థులు కూడా అకాడమిక్ ప్యానెల్ సభ్యులుగా ఉండకూడదు. వారి వయస్సు 56 సంవత్సరాలకు మించకూడదు.

అర్హత, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఖమ్మం గడ్డపై ఉద్యోగుల మహాగర్జన







**భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన 5 వేల మంది ఉద్యోగులు**

**టి.జి. జాక్ ఆధ్వర్యంలో మహాధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం**

**ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 27 (భద్రాద్రిన్యూస్) :**

ఉద్యోగుల న్యాయమైన హక్కులు, ఆర్థిక, సర్వీస్ ప్రయోజనాల సాధన కోసం తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టి.జి. జాక్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం ఐ.డి.ఓ.సి కార్యాలయం ఎదుట భారీ మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలకు చెందిన సుమారు 5 వేల మంది హాజరయ్యారు.

ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను, సంఘటిత శక్తిని చాటారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఒక్క గొంతుతో నినదించారు. మహాధర్నాకు టి.జి. జాక్ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు సమన్వయం చేశారు. వివిధ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్లు

ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి ఆర్థిక, సేవా, ఆరోగ్య భద్రత కల్పించాలని టి.జి. జాక్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా:

2వ పే రివిజన్ కమిషన్ (పి.ఆర్.సి.) నివేదికను వెంటనే తెప్పించి నిర్ణీత గడువులోగా అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి.

సుమారు రూ.10 వేల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను త్వరితగతిన చెల్లించాలి.

సి.పి.ఎస్.ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ.పి.ఎస్.)ను పునరుద్ధరించాలి.

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్/ఎన్ఈహెచ్ఎస్)ను సమర్థవంతంగా అమలు చేయాలి.

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: శ్రీనివాసరావు

టి.జి. జాక్ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సుమారు 5 వేల మంది ఉద్యోగులు ఒకే వేదికపైకి వచ్చి మహాధర్నాను విజయవంతం చేయడం ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమన్నారు. 2వ పి.ఆర్.సి., 6 డీఏలు, ఈహెచ్ఎస్, పెండింగ్ బిల్లులు, సి.పి.ఎస్. రద్దు--ఓ.పి.ఎస్. పునరుద్ధరణ వంటి అంశాలు ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక భద్రత, భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని తెలిపారు.

ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవలందించేది ఉద్యోగ వర్గమేనని పేర్కొన్నారు. అదే సమయంలో ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగుల సమస్యలపై అందరూ ఒక్క గొంతుతో మాట్లాడితే ప్రభుత్వంపై విన్నపానికి మరింత బలం చేకూరుతుందని, ఐక్యత, క్రమశిక్షణతో ప్రజాస్వామ్య పద్ధతిలో హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగులది ప్రత్యేక పాత్ర అని గుర్తుచేస్తూ, వచ్చేనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఖమ్మం నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని కోరారు.

అన్ని సంఘాల సమన్వయంతోనే విజయవంతం: వెంకటేశ్వరరావు

టి.జి. జాక్ జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సంఘాలు సమన్వయంతో పాల్గొనడం వల్లే మహాధర్నా విజయవంతమైందన్నారు. ఉద్యోగుల ఆర్థిక, సేవా, పెన్షన్, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాల మధ్య ఐక్యత, సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం

మహాధర్నా అనంతరం ఉద్యోగులు భారీ ర్యాలీగా ఖమ్మం కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. అనంతరం టి.జి. జాక్ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ లిదివాకర టి.ఎస్.లిను కలిసి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

2వ పి.ఆర్.సి. అమలు, 6 పెండింగ్ డీఏల విడుదల, సుమారు రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈహెచ్ఎస్/ఎన్ఈహెచ్ఎస్ సమర్థవంతమైన అమలు, సి.పి.ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. పునరుద్ధరణతో పాటు ఇతర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు.

భారీగా తరలివచ్చిన ఉద్యోగ సంఘాలు

ఈ మహాధర్నాకు పెన్షనర్స్, టీఎస్‌యూటీఎఫ్, టీపీఏటీఎఫ్, మున్సిపల్ ఫోరం, ఇరిగేషన్ ఫోరం తదితర సంఘాలు భారీ ర్యాలీగా తరలివచ్చి సంఘీభావం తెలిపాయి. ధర్నాకు హాజరైన ఉద్యోగులకు రెవెన్యూ అసోసియేషన్ తరపున టి. సునీల్ రెడ్డి టీ, స్నాక్స్, వాటర్ బాటిళ్లు అందించారు.

కార్యక్రమంలో టి.జి. జాక్ నాయకులు టి. సునీల్ రెడ్డి, పారుపల్లి నాగేశ్వరరావు, కట్ట శేఖర్, రంగారావు, రాయల నరసింహారావు, ఎస్.కే. రంజాన్, దుర్గా భవానీ, రాజేష్, విజయ్, వెంగలరావు, మోదుగు వేలాద్రి, కొణిదేన శ్రీనివాస్, ఎం. సుబ్బయ్య, టి. వేణు, వీరస్వామి, మల్లెల రవీంద్ర ప్రసాద్, యలమద్ది వెంకటేశ్వర్లు (వై.వి.), బిక్కు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, వేంకటపతి రాజు, ధరావత్ రాములు, మట్టా శ్రీనివాస్, సింగారపు వేణు, నాగిరెడ్డి, కరంచంద్, పరిష పుల్లయ్య, శేషు ప్రసాద్, పుష్ప రాజ్, రాంబాబు, ఉషశ్రీ, సుధారాణి, విజయకుమారి, జెడ్.ఎస్. జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, బి. చంద్రశేఖర్, ఎర్ర రమేష్, బెజ్జంకి ప్రభాకరాచారి, కోటపాటి రుక్మారావు, అశ్లాం, జిలాని, గఫూర్, మృదుల, రాధికా రెడ్డి, లలితకుమారి, విజయ, శ్రీధర్ సింగ్, వీరన్న, ప్రసాద్, నాగుల్ మీరా, గురుమూర్తి, కోమలి తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగుల న్యాయమైన సమస్యలకు పరిష్కారం లభించే వరకు ఐక్యత, సమన్వయం, క్రమశిక్షణతో ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని టి.జి. జాక్ నాయకులు స్పష్టం చేశారు.

# దేవదుర్గ గని నుంచి విరివిగా బంగారం, రాగి తీసి దేశ సంపదను పెంచుదాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు



**దేవదుర్గ లో కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని అధికారికంగాహోప్రారంభించిన డిప్యూటీ సీఎం**

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్ట్ 27( భద్రాద్రిన్యూస్ ):-**

దేవదుర్గ లో సైట్ క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం

స్థానికుల సహకారంతో త్వరితగతిన ఖనిజ అన్వేషణ కార్యక్రమాన్నిహోపూర్తి చేయాలి.

కర్ణాటకలోని దేవదుర్గ గని నుంచి పెద్ద ఎత్తున బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

రాయచూరు జిల్లా, దేవదుర్గ తాలూకా లింగదహళ్ళి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని అధికారికంగా డిప్యూటీ సీఎం ప్రారంభించారు అనంతరం ఖనిజ అన్వేష ప్రదేశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. దాదాపు 136 సంవత్సరాల సుదీర్ఘ మైనింగ్ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ (అన్వేషణ) హక్కులను దక్కించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్వేషణ పనులను సింగరేణి సంస్థ త్వరలోనే వేగవంతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమై ఇక్కడ బంగారం, రాగి విరివిగా లభిస్తే ప్రాంతీయంగా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి లభించడమే కాకుండా ఈ ప్రాంతం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పనుల పర్యవేక్షణ కోసం అధికారులు ఇక్కడే ఉండేలా సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఒక సైట్ ఆఫీస్‌ను, అలాగే రాకపోకల సౌకర్యార్థం హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయించిన వెంటనే ఈ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.

అలాగే, కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని చారిత్రక, సాంస్కృతిక బంధం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలోనే భాగమైనందున మన మూలాలు ఒక్కటేనని గుర్తుచేశారు., స్థానిక ప్రజల అండదండలతో ఈ ప్రాజెక్టును త్వరలోనే విజయవంతంగా పూర్తి చేసి దేశ సంపదను పెంచడానికి ఉపయోగపడదామని పిలుపునిచ్చారు. ఈ అన్వేషణ రెండు రాష్ట్రాల పురోగతికి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు.

దేవదుర్గ ప్రాంతంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. ఈ ప్రాంతంలో గతంలో సిఐ గా పని చేసిన పని చేశానని ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ డైరెక్టర్ గా ఇక్కడ బంగారం రాగి కనీసం పనులను స్థానికుల సమక్షంలో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ పరమానంద స్వామి గుట్ట పరమానంద స్వామి ఆశీస్సులతో ఇక్కడ బంగారు నిక్షేపాలు లభించాలని స్థానికులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు

రాయచూర్ లో బంగారం, రాగి ఖనిజ బ్లాకును పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

లింగదహళ్ళి గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు తనయుడు, కాంగ్రెస్ నాయకుడు రవి బోసురాజు మరియు స్థానిక సర్పంచ్ ఎల్లమ్మ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా లింగదహళ్ళిలోని దేవదుర్గ బంగారు ఖనిజ బ్లాక్ వ్యూ పాయింట్ నుంచి ఖనిజ అన్వేషణహోచేపట్టనున్న ప్రాంతాలను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడి బ్లాక్ నుంచి సింగరేణి అధికారులు సేకరించిన వివిధ రకాల ఖనిజ నమూనాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించబోయే బంగారం, రాగి వెలికితీత, అన్వేషణ ప్రక్రియల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగరేణి అధికారులు మరియు కర్ణాటక రాష్ట్ర అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశం నిర్వహించి ఖనిజ అన్వేషణపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యటన ముగించుకుని లింగదహళ్ళి గ్రామంలోని చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ పరమానంద శివాలయాన్ని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ సీకే వెంకటేశ్వర్లు, జీఎం పంకజ్ కుల శ్రేష్ఠ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, సింగరేణి ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.